క్లుప్తంగా...

నేడు మెగా వైద్య శిబిరం

గౌతంనగర్: జ్యోతినగర్ సంక్షేమ సంఘం, సన్‌షైన్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంక్షేమ సంఘం అధ్యక్షులు మనోజ్‌కుమార్ తెలిపారు. ఉదయం 10 నుండి 2 వరకు నిర్వహించే వైద్య శిబిరంలో ఈసీజీ, షుగర్, ఆర్థో, బీసీ సాధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

మౌలాలి: మౌలాలి డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో శనివారం కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలోని సమస్యలను కాలనీవాసులు కార్పొరేటర్‌కు తెలియచేశారు.

నేడు శ్రీనివాస కల్యాణం

కాప్రా: తిరుమల శ్రీవారికి సంకల్పించిన 111 కళ్యాణాలలో భాగంగా శ్రీవేంకటేశ్వర మహా మంత్ర పీఠం ఆధ్వర్యంలో కమలానగర్‌లోని సీనియర్ సిటిజన్ గ్రౌండ్‌లో ఆదివారం ఉదయం 10:30 కు 43వ శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తున్నట్లు కమలానగర్ కాలనీవాసులు ఓ ప్రకటనలో తెలిపారు. స్వామి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించగలరని కాలనీవాసులు కోరారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

బోడుప్పల్: బోడుప్పల్ నగర పాలక సంస్థ బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బోడుప్పల్‌లోని బొమ్మక్ గంగయ్య కన్వెన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈకార్యక్రమానికి మంత్రి చామకూర మల్లారెడ్డి, జిల్లా పార్టీ ఇన్‌చార్జి పల్లా రాజేశ్వరి రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజు, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి హాజరవుతున్నట్లు వెల్లడించారు.

అలరించిన నృత్యం



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో శనివారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పూజల ప్రవీణ శిష్యబృందం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

చలివేంద్రం ప్రారంభం



మల్కాజిగిరి: శ్రవణ్ మిత్ర మండలి ఆధ్వర్యంలో మల్కాజిగిరి గీతానగర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బీజేపీ ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు వెంకటేష్ ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రవణ్, నర్సింహగౌడ్ పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటాం



ఆర్థికసాయం అందజేసిన బీఎల్ఆర్ ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి

కుషాయిగూడ: ఆపదలో ఉన్న పేదలకు బీఎల్ఆర్ ట్రస్టు అండగా నిలుస్తుందని ట్రస్టు ప్రతినిధి గుమ్మడి జంపాల్‌రెడ్డి అన్నారు. శనివారం అనారోగ్యంతో మరణించిన హెచ్‌బీకాలనీ, కైలాసగిరికి చెందిన వర్ధనమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం 10 వేల ఆర్థికసాయం అందజేశారు.

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం



మేడిపల్లి: పీర్జాదిగూడలో నివాసమున్న కిరణ్ సోదరుడు రాజు నకిరేకల్‌వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.దీంతో కిరణ్ మిత్రులు కలిసి రాజు కుటుంబానికి రూ.51వేల ఆర్థికసాయం అందజేశారు.

వైభవంగా కొనసాగుతున్న స్వామివారి బ్రహ్మోత్సవాలు



స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి మల్లారెడ్డి



ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



శ్రీ చీర్యాల లక్ష్మీనృసింహస్వామి పంచదశ వార్షిక బ్రహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహోత్సవాల రెండవరోజైన శనివారం దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. యాగశాలలో సుదర్శనారసింహయజ్ఞ పూజ కన్నుల పండువగా నిర్వహించారు. సాయంత్రం సాముహిక విష్ణుసహస్రనామపారాయణం, సాయమారాధన నిర్వహించారు. మంత్రి చామకూర మల్లారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బేతిసుభాష్‌రెడ్డిలు స్వామివారిని దర్శించుకున్నారు. - కీసర

59 జీవోను సద్వినియోగం చేసుకోండి



అల్వాల్: 59 జీవోను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. శనివారం నేరేడ్‌మెట్‌లోని మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆయన తహసీల్దార్ వెంకటేశ్వర్లు, కార్పొరేటర్‌లు మీనారెడ్డి, సునీతయాదవ్, ప్రేమ్‌కుమార్‌లతో కలిసి 15 మంది లబ్ధిదారులకు అయన పత్రాలు పంపిణీ చేశారు.

లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు

పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్



ఉప్పల్: ఉప్పల్ సర్కిల్‌లో శనివారం జోనల్ కమిషనర్ పంకజ పారిశుద్ధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమారి, డీఈ చందనలతో కలిసి ఉప్పల్, హబ్సిగూడ, రామంతాపూర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రతి సర్కిల్‌ను చెత్త రహిత సర్కిల్‌గా తీర్చిదిద్దేందుకు పది రోజుల ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. త్వరలో చెత్త డంపింగ్ పాయింట్స్ కనబడకుండా చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఉప్పల్ గోల్డెన్ కేఫ్ వద్ద చెత్త పాయింట్‌ను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ పంకజ, డిసి అరుణ కుమారి



సమావేశంలో మాట్లాడుతున్న నందికంటి శ్రీధర్

గొప్పలే తప్ప అభివృద్ధి శూన్యం

మల్కాజిగిరి: రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడమే తప్ప చేసిన అభివృద్ధి శూన్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ అన్నారు. ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో పాదయాత్ర ముగింపు సందర్భంగా బీజెఆర్‌నగర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో 32 రోజులు పాదయాత్ర పూర్తయిందని , పాదయాత్రలో ప్రజల నుండి పెద్ద ఎత్తున సమస్యలు తెలుసుకున్నామన్నారు. సమావేవంలో నాయకులు వెంకటేష్ యాదవ్, ఉమేష్‌సింగ్ పాల్గొన్నారు.

75 సంవత్సరాలైనా అంబేడ్కర్ ఆశయాలు నెరవేరలేదు

కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్

జవహర్‌నగర్: 75 సంవత్సరాలైనా అంబేద్కర్ ఆశయాలు నెరవేరలేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సాయంత్రం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. అంబేడ్కర్ మహార్యాలీని మల్కాజిగిరి డీసీపీ జానకీ జెండా ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సభకు పలువురు ప్రముఖులు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ అంబేడ్కర్ కులమతాలు పోవాలని కలలుకన్నా ఇప్పటి వరకు పోలేదన్నారు. 75 ఏండ్లు గడిచినా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు రాలేదని, మహిళా రిజర్వేషన్ల అమలు జరగడంలేదన్నారు. మాజీ ఎంబీసీ చైర్మెన్ తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్యాలు ..

మహార్యాలీలో డప్పు కళాకారులు, ఒగ్గు కళాకారులు, బంజారా నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జవహర్‌నగర్‌లోని ప్రజలు కుటుంబ సమేతంగా ర్యాలీలో పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

భారత్ దర్శన్ యాత్రను ప్రారంభించిన మురళీధర్ రావు

మేడ్చల్: ఆధ్యాత్మికం సముపార్జన భారత్ యాత్ర దర్శన్ ప్రధాన ఉద్దేశమని బీజేపీ మధ్యప్రదేశ్ బీజేపీ వ్యవహారాల ఇంచార్జ్ జాతీయ నాయకుడు మురళీధర్‌రావు పేర్కొన్నారు. భాగ్యనగర్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన భారత్ దర్శన్ యాత్రను మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి వెంకటేశ్వర ఆలయం వద్ద పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఉపఖండం ఆధ్యాత్మికతకు నెలవైందని అన్ని క్షేత్రాను దర్శించడం వల్ల ఆధ్యాత్మికతతో పాటు విజ్ఞానాన్ని పొందవచ్చని అన్నారు.

బీజేపీ రాష్ట్ర చీఫ్ బండికి ఘన స్వాగతం



బీజేపీ శ్రేణులతో స్టేట్ చీఫ్ బండి సంజయ్, ప్రవీణ్‌రావు, విక్రంరెడ్డి, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్: వరంగల్‌లో జరుగుతున్న నిరుద్యోగ మార్చ్‌కు వెళుతున్న బీజేపీ రాష్ట్ర చీఫ్ బండి సంజయ్‌కు ఘట్‌కేసర్‌లో బీజేపీ శ్రేణులు శనివారం ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా పట్టణంలోని బైపాస్ చౌరస్తాలో శాలువాతో సత్కరించారు. అనంతరం అవుషాపూర్ పీపీఆర్ కన్వెన్షన్‌లో భోజనం చేసి వరంగల్ నిరుద్యోగ మార్చ్‌కు బయల్దేరారు. బీజేపీ జిల్లా రూరల్ అధ్యక్షుడు విక్రంరెడ్డి, మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రావు పాల్గొన్నారు.

సమావేశాన్ని బహిష్కరించిన పంచాయతీ పాలకవర్గ సభ్యులు

ఘట్‌కేసర్: ఎదులాబాద్ పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాలకవర్గ సమావేశాన్ని పలువురు పాలకవర్గ సభ్యులు బహిష్కరించారు. గతంలో పంచాయతీపై వచ్చిన అవనీతి ఆరోపణలు, నకిలీ రశీదులపై నిగ్గు తేల్చకుండ సమావేశాలకు హాజరయ్యేది లేదని నినాదాలు చేశారు.

త్వైకాండో పోటీల్లో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

కీసర: ఇటీవల రాజాస్థాన్‌లో జరిగిన జాతీయస్థాయి సబ్ -జూనియర్ తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో రాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న నాగవైష్ణవి సత్తా చాటింది. పోటీల్లో తృతీయ స్థానం పొంది కాంస్య పతకం సాధించింది. ఈ మేరకు శనివారం నాగ వైష్ణవిని ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, పీఈటీ మనోహర్, తైక్వాండో అకాడమి కోచ్ మధుసూదన్‌లు అభినందించారు.

రంజాన్ కానుకల పంపిణీ

అల్వాల్/గౌతంనగర్: అన్ని వర్గాల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అల్వాల్‌లో ఆమె శనివారం రంజాన్ కానుకలు పంపిణీ చేశారు. అలాగే మచ్చబొల్లారంలో స్థానిక కార్పొరేటర్ జితేంద్రనాథ్ కానుకలు పంపిణీ చేశారు. గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్‌గూడలోని ఖుతుబ్‌షాహి మసీద్‌లో కార్పొరేటర్ మేకల సునీతయాదవ్ కానుకలు పంపిణీ చేశారు.

మల్లాపూర్: నాచారం డివిజన్ పరిధిలోని జామియా మసీదులో శనివారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ తెలంగాణ రాష్ట ప్రభుత్వం అందజేసే రంజాన్ తోఫాలను అందచేశారు. కార్యక్రమంలో మసీద్ కమిటీ సభ్యులు సయ్యద్‌గఫూర్, షేక్‌మహమూద్ పాల్గొన్నారు.



కానుకలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

అంబేడ్కర్‌నగర్‌లో పర్యటించిన కార్పొరేటర్



అంబేడ్కర్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్

మల్లాపూర్: ఇటీవల కురిసిన వర్షానికి నాచారం డివిజన్ పటేల్‌కుంట చెరువులో నుండి నీరు అంబేద్కర్ నగర్‌లో ప్రవహించడంతో నాలా పక్కన ఉన్న నాలుగు ఇళ్లు పూర్తిగా పాడయ్యాయి. కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ బాధితులకు స్థానిక లాల్‌బహదూర్ శాస్త్రి భవనంలో వసతితో పాటు భోజన వసతి కల్పించారు. శనివారం కాలనీలో ఆమె అధికారులతో కలిసి పర్యటించారు. మరో మూడు రోజుల్లో అంబేడ్కర్‌నగర్ బ్రిడ్జి వద్ద డైవర్షన్‌ను తొలగించి నాలాను ప్రారంభిస్తే సమస్య పరిష్కారమవుతుందన్నారు. త్వరితగతిన బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని ఆమె అధికారులకు సూచించారు.

ప్రజా పరిచయం

గౌతంనగర్: ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు ముందుండాలని కార్పొరేటర్ మేకల సునీతరాము యాదవ్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని మల్లికార్జునగర్, గౌతంనగర్ కమ్యూనిటీ హాల్‌లలో స్థానిక సమస్యలపై ప్రజా పరిచయం (పబ్లిక్ కాంటాక్ట్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా చేపట్టిన ప్రజా పరిచయం కార్యక్రమంలో సమస్యల పరిష్కారానికి ప్రజలు ముందుకు రావాలన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ మేకల సునీతయాదవ్



రంజాన్ తోఫాలను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్

మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక కృషి

ఉప్పల్: తెలంగాణ రాష్ట ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తుందని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శనివారం బీరప్పగడ్డ మజీద్- ఈ - మునవ్వరాలో రంజాన్ తోఫాలను పంపిణీ చేశారు. అన్నివర్గాల ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక



ఇఫ్తార్ విందులో నందికంటి శ్రీధర్

మౌలాలి: మౌలాలి డివిజన్ చందాబాద్ కాలనీలోని క్లాసిక్ గార్డెన్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పా టుచేశారు. డీసీసీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ హాజరై మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీకన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్ యాదవ్, వంశీ ముదిరాజ్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



మెడికల్ కిట్ పంపిణీ చేస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి

బోడుప్పల్: ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. బోడుప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన హెల్త్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీపీ, షుగర్‌తో బాధపడుతున్న వారికి మందుల కిట్‌లను ఉచితం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కుంభం కిరణ్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ నారాయణ, మెడికల్ ఆఫీసర్ రవి పాల్గొన్నారు.

పలువురి కాంగ్రెస్ నేతల అరెస్ట్

కాప్రా: జవహర్‌నగర్ కార్పొరేషన్‌కు మంత్రి కేటీఆర్ రానున్న నేపథ్యంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నేతలను శనివారం కుషాయిగూడ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కాప్రా డివిజన్ కేసీఆర్‌నగర్‌లో అర్హులైన ప్రజలకు పట్టాలు జారీ చేయకుండా నిలిపివేస్తున్నారని ఈ విషయంపై మంత్రి కేటీఆర్‌కు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తుండగా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం దారుణమన్నారు. నాయకులు తోటకూర శ్రీకాంత్, జొన్నపల్లి కమలాకర్, తదితరులు ఉన్నారు.

వార్డు సమస్యల పరిష్కారానికి కృషి

శామీర్‌పేట్: వార్డు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని కౌన్సిలర్ పాలమొల్ల పాండు అన్నారు. తూంకుంట మున్సిపాలిటీలోని ఉప్పరిపల్లి 2వ వార్డులో రూ. 15 లక్షల నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం కౌన్సిలర్ పాలమొల్ల పాండు ప్రారంభించారు. స్థానిక నాయకులు, ప్రజల సహకారంతో 2వ వార్డును మరింత అభివృద్ధి పరిచేందుకు శ్రమిస్తానని ఆయన తెలిపారు.



ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వేణుగోపాల్

మల్కాజిగిరి: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ అధ్యక్షుడిగా కంతి వేణుగోపాల్ నియమితులయ్యారు. శనివారం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నందికంటి శ్రీధర్, ఎస్సీ విభాగం అధ్యక్షుడు సానాది శంకర్ నియామక పత్రాన్ని అందజేశారు.



కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



రామంతాపూర్ : డివిజన్ పరిధిలోని ఎస్సీ మాదిగ సేవా సంఘానికి నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు శనివారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు సమక్షంలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. చైర్మన్‌గా వంగూరి సత్యనారాయణ, అధ్యక్షులుగా రాపోలు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బైగళ్ళ మల్లికార్జున్, కోశాధికారిగా కొండూరి నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా రాపోలు మహేందర్, నర్సింగ్‌రావు ప్రమాణ స్వీకారం చేశారు.